చరిత్ర
నిన్న జరిగింది నేటి 'చరిత్ర'-నేడు జరిగేది రేపటి 'చరిత్ర'

TS-20-0147370

# మన మాట

TELANAGANA సంపుటి 7 సంచిక 211

ప్రతి పదం ప్రజల పక్షం

Stv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది

మంగళవారం | 3 ఫిబ్రవరి | 2026 | పేజీలు : 12

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA




# ప్రజాసేవ లోనే పుష్పాల భాస్కర్

## 24/7

## వ్యాపారం నుంచి ప్రజాసేవ దాకా...



ఒక సాధారణ ఉద్యోగి కుమారుడు, కళ్లముందే కుటుంబమంతా మోసపోయిన పరిణామానికి మూగసాక్షిగా నిలిచిన వాడు. పరువు కోసం, తమ పేరు చెప్పుకొని డబ్బు దాచుకున్న వాళ్లు నష్టపోకుండా తన సర్వీసు అంతా కష్టపడి సంపాదించిన 14 లక్షల రూపాయలను తండ్రి పలహారంలాగా పంచిపెట్టిన దృశ్యాలను కళ్లారా చూసిన వాడు. చిన్నపాటి వ్యాపారంతో కాంట్రాక్టర్ గా ఎదిగిన వాడు, క్రమంగా గవర్నమెంట్ వరక్స్ క్వాలిటీగా చేసే కాంట్రాక్టర్ గా తనేంటో నిరూపించుకున్నవాడు.. ఇటు రాజకీయంగా కూడా తనదైన ప్రత్యేకతను చూపించుకున్న వాడు.. అటు వ్యాపారమైనా, ఇటు రాజకీయమైనా ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా దీటుగా ఎదురొడ్డి నిలిచిన వాడు.. ఇలా చెప్పుకుంటూ పోతే.. చాలా ఉంది. చాలా.. చాలా ఉంది. ఇలా.. తనకు ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేక పోయినా.. ఓ వైపు వ్యాపారంలో రాణించి, మరో వైపు.. రాజకీయాల్లో వెలుగొందిన తనదైన వ్యక్తిత్వం కలిగిన వారే పుష్పాల భాస్కర్. హైదరాబాద్ శివారులోని షాపూర్నగర్ ప్రాంతంలో పుట్టి, ఇక్కడే పెరిగిన వ్యక్తి. దాదాపు నాలుగు దశాబ్దాలుగా ఆ ప్రాంతంలో చోటు చేసుకున్న పరిణామాలన్నింటికీ సజీవ సాక్షి.



- షాపూర్‌నగర్ గల్లీల్లో మొదలైన ప్రయాణం
- స్టేషనరీ షాప్ నుంచి కాంట్రాక్టర్ దాకా
- అవమానాల నుంచి బౌన్స్‌బ్యాక్ దాకా
- పార్టీ ఆఫీసుల నుంచి పోలీస్ స్టేషన్ల దాకా
- కరోనా రోడ్ల నుంచి స్కూల్ క్లాస్‌రూమ్ దాకా
- ఒక రాజకీయ నేత కథ మాత్రమే కాదు
- గ్రౌండ్ లెవెల్‌లో ప్రాబ్లమ్స్ చూసిన నాయకుడి గాథ

### నో పొలిటికల్ బ్యాక్ గ్రౌండ్ - ఓన్లీ పబ్లిక్ :

తమ ఫ్యామిలీకి పొలిటికల్ బ్యాక్గ్రౌండ్ లేదని చెప్పే పుష్పాల భాస్కర్, ఇప్పుడు మాత్రం 24/7 విత్ పబ్లిక్ అనేదే తన ఆశ, ఆశయం, జీవితం అని స్పష్టం చేస్తారు. వ్యాపారంలో ఎదురు దెబ్బలు, చేదు అనుభవాలు, రాజకీయాల్లో ఇంటర్నల్ పాలిటిక్స్, తెలంగాణ ఉద్యమంలో అవసరార్థులకు బ్యాక్ఎండ్ సపోర్ట్, కరోనా కాలంలో ప్రాణాలకు తెగించి సేవలు, మార్కెట్ లో సమస్యల పరిష్కార మార్గాలు, కార్మికులకు న్యాయం చేసే కార్యకలాపాలు, కాలుష్యంపై ప్రజలతో కలిసి పోరాటం, విద్య మీద అపార గౌరవం ఇవన్నీ పుష్పాల భాస్కర్ కు చెందిన ఒకే దారంలో ఇమిడి పోతాయి. ఆయన జీవితానుభవాలు వింటే.. అడుగడుగు నా అల్లుకున్న ముళ్లదారిని చూసి భయపడకుండా.. సాహసోపే తంగా తనకు అనుకూలమైన పూల బాటగా మలచుకున్న అరుదైన నాయకుడిగా గోచరిస్తారు పుష్పాల భాస్కర్.



# సమస్య ఎదురైతే రూట్ లెవెల్ ట్రీట్‌మెంట్




పుప్పాల భాస్కర్ తండ్రి IDPLలో ప్రభుత్వ ఉద్యోగి. ఆయన వీఆర్ఎస్ తీసుకున్న తర్వాత కుటుంబం మీద బాధ్యతలు మరింత పెరిగాయి. దీంతో, ఆయన కుటుంబం బిజినెస్ వైపు అడుగులు వేసింది. భాస్కర్ కూడా ఇంటర్మీడియట్ నుంచే బిజినెస్లోకి అడుగు పెట్టారు. మొదట స్టేషనరీ షాప్ పెట్టారు. ఏడాది తిరక్కుండానే హోల్సేల్ స్టేషనరీగా మారి కాంట్రాక్టుల వరకు వెళ్లారు. చుట్టుపక్కల స్కూల్స్ కు పుస్తకాలు సప్లై చేసే స్థాయికి బిజినెస్ పెరిగింది. అప్పటినుంచి బిజినెస్సే మన లైఫ్.. అని ఆయన డిసైడ్ అయ్యారు. అయితే, ఈ ప్రయాణం అంత సాఫీగా సాగలేదు. ఒక దశలో చిట్ ఫండ్ వ్యాపారంలో భాగస్వామిగా ఉన్న కారణంగా ఎదురైన సమస్యలు కుటుంబాన్ని తీవ్రంగా కుదిపేశాయి. భాస్కర్ మాటల్లోనే వినాలంటే జీవితంలో చూడకూడని సమయం చూశాం అంటారు. ఆ సమయంలో ఆయన నోట వచ్చే మాట భారంగా వినపడుతుంది. అయినప్పటికీ.. గడ్డు పరిస్థితులకు ఎదురొడ్డి సక్సెస్ ఫుల్ బిజినెస్ మన్, సక్సెస్ ఫుల్ పొలిటీషియన్ స్థాయికి ఎదిగారు. దీనికి తాను ఫాలో అయ్యే చిట్కా గురించి చెబుతారు. అవకాశం వచ్చినప్పుడు చిన్నదాన్ని కూడా ఒక సిస్టమ్గా మార్చుకుంటానంటారు. అదే తన సక్సెస్ సీక్రెట్ అని చెబుతారు. ఒక్క వ్యాపారంలోనే కాదు.. రాజకీయాల్లో కూడా ఇదే అనుసరిస్తారు. సమస్య ఎదురైతే దాని మూలాలను పట్టుకొని అధిగమిస్తారు. దీన్నే రూట్ లెవెల్ ట్రీట్మెంట్ అనుకోవచ్చు.

## కుటుంబం, నమ్మకం, ఒక పెద్ద షాక్ :

చిట్ఫండ్, ఫైనాన్స్ బిజినెస్ అంటే నమ్మకం మీద నడిచే వ్యవహారం. భాస్కర్ కుటుంబం కూడా అదే నమ్మకాన్ని పెట్టుకుంది. అయితే, భాస్కర్ చెప్పిన కీలక అంశాల్లో ఇదొకటి. తండ్రి ప్రభుత్వ ఉద్యోగి కావడంతో, చిట్ఫండ్ వ్యవహారాలు తల్లిపేరుపై నడిపించాల్సి వచ్చింది. ఇక్కడే ఒక పెద్ద దెబ్బ పడింది. ఈ వ్యవహారంలో భాగస్వాముల చేతిలో మోసపోవడం జరిగింది. బిజినెస్ నుంచి తాము తప్పుకున్న తర్వాత కూడా, అప్పటి దాకా తమతో కలిసి ఉన్న పార్ట్నర్లు భాస్కర్ తల్లి సంతకాలు ఉపయోగించుకుని కొంతకాలం పాటు డిపాజిట్లు వసూలు చేస్తూనే పోయారు. పెద్ద మొత్తంలో డబ్బులు దండుకొని ఆ తర్వాత వాళ్లు పారిపోయారు. ఫలితంగా ఆ బాధ్యత తమ తండ్రి తీసుకున్నాడని ఒకింత గర్వంగా చెబుతారు. చిట్ఫండ్లో తాము డబ్బులు పెట్టామంటూ చాలామంది రశీదులతో ఇంటి దగ్గరికి రావడం, గొడవ చేయడం.. ఇది తమ కుటుంబం ఎదుర్కొన్న చాలా విషమ పరీక్షగా వివరిస్తారు.



సరిగ్గా అవి భాస్కర్కు కొత్తగా పెళ్లయిన రోజులు. కుటుంబం మొత్తం కుదేలయ్యే పరిస్థితి. ఆ సందర్భంలో ఆయన తండ్రి తీసుకున్న నిర్ణయం భాస్కర్ జీవితంలో 'కోర్ పాయింట్'గా మారింది. తండ్రికి ఉద్యోగంలో ఋఖి ద్వారా వచ్చిన డబ్బులు దాదాపు 14 లక్షల రూపాయలు. వాటిలో ఇంటికి ఒక్క పైసా కూడా తీసుకురాకుండా, తమ పేరుతో, తమపై నమ్మకంతో డిపాజిట్ చేశామని రశీదులు పట్టుకొచ్చిన వాళ్లకు తిరిగి ఇచ్చేశారు. వందలూ, వేలూ కాదు.. అలా.. ఏకంగా 14లక్షల రూపాయలు తన సర్వీసులో సంపాదించిన సొమ్మంతో పాటు షాపు ల్యాండ్ అమ్మి 60 లక్షలు రూపాయలు మాట కోసం, పరువు కోసం తన ప్రమేయం లేకున్నా అందరినీ పిలిచి ఇచ్చేశారు భాస్కర్ వాళ్ల నాన్నగారు.



ఆ సందర్భంలో అమ్మతో పాటు బంధువులు, ఇరుగు పొరుగు వాళ్లు కూడా నాన్నను వారించే ప్రయత్నం చేస్తే.. 'నాకు ముగ్గురు కొడుకులు అంటే మూడు కోట్లు ఆస్తి ఉన్నట్టే' అని తండ్రి చెప్పిన మాట భాస్కర్ మనసులో నాటుకు పోయింది. తమ పట్ల తండ్రికి ఉన్న నమ్మకాన్ని, భరోసాను వమ్ము చేయొద్దని డిసైడైపోయారు. ఇక్కడే 'పబ్లిక్' అనే మాట భాస్కర్ జీవితంలో ఒక విలువైనదిగా ముద్ర పడింది. ఈ సంఘటన భాస్కర్ వ్యక్తిత్వంలో రెండు విషయాలపై క్లారిటీని పెంచినట్టు ఆయన మాటల్లో అర్థం చేసుకోవచ్చు. ఒకటేమో నమ్మకం విలువ తెలిసింది, రెండోది సమాజంలో మంచి పేరు తెచ్చుకున్నా ఎదురు దెబ్బలు తగిలేందుకు చాలా అవకాశాలున్నాయనే చేదు నిజం అర్థమయ్యింది. అక్కడే ఆయనలో 'కసి' మొదలైందని కూడా చెప్పడం గమనించాల్సిన విషయం. 'శత్రువుకి కూడా అలాంటి పరిస్థితులు రావద్దు.. అనే మూమెంట్స్ మేము చూసినాం.' అని బాధగా చెబుతారు భాస్కర్.














## వ్యాపారం నుంచి కాంట్రాక్టర్ దాకా...

# 'గ్రౌండ్ రియాలిటీ' :



ఆ షాక్ తర్వాత తన బిజినెస్ను విస్తరించే దిశగా భాస్కర్ అడుగులు వేశారు. ఇసుక ఫిల్టర్లు, స్టోన్ క్రషర్ యూనిట్లు, లీజ్ ప్రాపర్టీల్లో పనులు, క్వారీ ప్రయత్నాలు.. ఒక దశలో ఆయన కన్స్ట్రక్షన్, మెటీరియల్ బిజినెస్ సైడ్లో బలంగా ఉన్నట్టు చెబుతారు. చివరకు నగరం విస్తరించడం, డెవలప్మెంట్ జరగడం వంటి కారణాలతో క్వారీ, బ్లాస్టింగ్ లైసెన్స్ రెన్యూవల్ లో టెక్నికల్ ప్రాబ్లమ్స్ ఎదురయ్యాయి. వీటికి మార్కెట్లో కాంపిటీషన్ కూడా తోడైంది. దీంతో, ఒక దశలో వాటి నుంచి బయటకు వచ్చారు. వాహనాలు, లేబర్ను డిస్పోజ్ చేసి, అన్నీ క్లోజ్ చేసి.. 'గవర్నమెంట్ కాంట్రాక్టర్'గా స్థిరపడ్డారు. తాను చేసిన వరక్స్ గురించి టెక్నికల్గా తనకు అవగాహన ఉందని భాస్కర్ పదే పదే చెబుతారు. తర్వాత అభివృద్ధికి సంబంధించిన డ్రైనేజీ, రోడ్లు, సిగ్నల్స్, పబ్లిక్ సేఫ్టీ వంటి అంశాల్లో ఆ టెక్నికల్ అప్రోచ్ ఉపయోగపడుతోంది.





# అవమానం నుంచి అవకాశాల సృష్టికర్త

కాంట్రాక్టర్గా లైఫ్ స్టార్ట్ చేసిన భాస్కర్కు మరో కీలక సంఘటన ఎదురయ్యింది. అది హైదరాబాద్-విజయవాడ మార్గంలో 65 కిలోమీటర్ల మేర రోడ్ విస్తరణకు సంబంధించిన వర్క్. రోడ్ వర్క్ కాంట్రాక్ట్, అగ్రిమెంట్, మిషనరీ అన్నీ రెడీ... కానీ, చివరికి 'కంప్లైంట్' పేరుతో ఫైల్ పక్కకి



పెట్టారు. 'వర్క్ క్యాన్సల్ చేస్తాం' అని ఆఫీసుకు పిలిపించారు. దీంతో, ఆయన అప్పటికప్పుడు హైదరాబాద్ నుంచి స్వయంగా అంతదూరం బైక్ పైనే వెళ్లారు. అక్కడ పోలీస్ స్టేషన్లో తప్పు చేసినోడిని నిలబెట్టినట్టు గోడకు నిలబెట్టారని, ఎదుటి వాళ్లు నవ్వుతూ 'తెలంగాణ వాళ్లు ఇక్కడ పని చేస్తారా?' అని అవహేళన చేశారని గుర్తు చేసుకుంటారు పుప్పాల భాస్కర్. ఇవన్నీ ఆయనకు ఒక గాయంలా తగిలినట్టు స్పష్టంగా అర్థమవుతుంది. ఆ క్షణాన్ని ఆయన ఒక 'అవమానం'గా మాత్రమే తీసుకోలేదు.. ఒక 'టర్నింగ్ పాయింట్'గా మలచుకున్నారు. చివరికి సెటిల్మెంట్ చేసుకున్నారు. ఆ సెటిల్మెంట్ ప్రకారం లెఫ్ట్ సైడ్ రోడ్ భాస్కర్కి, రైట్ సైడ్ వేరొకరికి కేటాయించారు. దీంతో, ఆ ప్రాజెక్టో కచ్చితంగా నాణ్యమైన పని చేసి చూపించారు భాస్కర్. అంతేకాదు.. ఎవరైతే అవమానించారో.. వాళ్లముందే.. ఆ వర్క్నే రాజమండ్రి,



విజయవాడ ప్రాంతాలకు చెందిన ముగ్గురు సూపర్వైజర్లను పెట్టుకొని తన పని తనే ప్రూవ్ చేసుకున్నారు. చివరకు అధికారులు మీటింగ్స్లో కూడా తనను పక్కన పెట్టలేని స్థాయికి చేరుకున్నారు. ఇవన్నీ ఆయన 'బౌన్స్ బ్యాక్' ప్రస్థానంలో ముఖ్యమైన భాగం. స్వయంగా తనే చెబుతారు.. 'రబ్బర్ బాల్ కాదు, స్ప్రింగ్ బాల్ లెక్క బౌన్స్ అవుతా' అని అంటారు. .ఇక్కడ భాస్కర్ మైండ్సెట్ స్పష్టంగా కనిపిస్తుంది. 'నన్ను తక్కువగా చూస్తే.. నేను పని చేసి చూపించి వాళ్లకు సమాధానం చెబుతా' అంటారు.








# రాజకీయ అడుగులు - స్నేహం నుంచి అనుబంధం వరకు





పుప్పాల భాస్కర్ది రాజకీయ వారసత్వం కాదు. పరిచయాలు, స్నేహాలు, స్థానికంగా కలిసి ఎదిగిన బంధాల వల్ల రాజకీయంలోకి ప్రవేశించినట్లు చెబుతారు. ఇలా.. భాస్కర్ రాజకీయ ప్రస్థానం ఒకరోజులో మొదలైనది కాదు. ఆయన మాటల్లో కాంగ్రెస్ పార్టీ పెద్దలు శివశంకర్ గారు, డాక్టర్ వినయ్ కుమార్ గారు వంటి నాయకులతో పరిచయం, ఆ తర్వాత వారి ఆశీర్వాదం, తాను పార్టీ పనుల్లో యాక్టివ్గా ఉండటం... ఇవన్నీ తనకు కలిసి వచ్చాయని చెబతారు. అలాగే, కుత్బుల్లాపూర్ స్థానిక రాజకీయాల్లో చూస్తే.. శ్రీశైలం గౌడ్ గారితో చాలా దగ్గరి అనుబంధం ఉందని, కుటుంబాల స్థాయిలో పరిచయం ఉందని పుప్పాల భాస్కర్ చెబుతారు. వాలీబాల్ ఆడే రోజుల నుంచి తమది 'అన్నదమ్ముల రిలేషన్' లాంటిదని అంటారు. కానీ రాజకీయాల్లో స్నేహంతో పాటు ఇంటర్నల్ పవర్ గేమ్స్ కూడా ఉంటాయని భాస్కర్కు ఆలస్యంగా అర్థమయ్యింది. శివశంకర్ గారి ఆశీర్వాదం, దానం నాగేందర్ గారి ప్రోద్భలంతో గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ కమిటీలో జనరల్ సెక్రటరీగా అవకాశం దక్కడం, దాంతో స్థానికంగా రివర్స్ పాలిటిక్స్ మొదలవడం... ఏకంగా దానం నాగేందర్కు కాల్ చేసి.. తన నియోజకవర్గంలో తన ప్రమేయం లేకుండా ఎలా ఇచ్చావ్? అంటూ ఆ పోస్టు తీసేయించడానికి జరిగిన ప్రయత్నాలు.. ఇవన్నీ.. తనకు ఎదురైన సవాళ్లుగా వివరిస్తారు. ఇక్కడ భాస్కర్ ఒక విషయం గట్టిగా చెబుతారు. తన ఎదుగుదలకు మొదటి కారణం, ఆశీర్వాదం పెద్దలు శివశంకర్ గారిదే అని. 'ఈ రోజు తాను ఒక్కొక్క స్టెప్ ఎదుగుతున్నా అంటే 100% శివశంకర్ గారి ఆశీర్వాదమే.' అని స్పష్టంగా తెలియజేస్తారు.

## పదవి వచ్చింది అదే రోజున 'రివర్స్ రాజకీయం' మొదలైంది

కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పుప్పాల భాస్కర్కు గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ కమిటీలో జనరల్ సెక్రటరీ పదవి రావడం అంటే.. ఒక ప్రివిలేజ్, ఒక గుర్తింపు, కానీ, అదే సమయంలో స్థానిక రాజకీయాల్లో మాత్రం ఆయన ఎదుగుదలపై ఓర్వలేని తనం కనిపించింది. తనపై కక్షలు, కుట్రలు మొదలైనట్టు చెబుతారు. వాటిలో కొన్నింటిని గుర్తు చేసుకుంటారు. ఎన్నికల్లో పోటీ చేయడానికి టికెట్ ఆశ చూపించి చివర్లో ఇవ్వకపోవడం, బీఫామ్ కోసం చివరి మూడు రోజులు వెయిట్ చేయించడం, ఉన్నట్టుండి మైనారిటీ అభ్యర్థిని తెర మీదకి







తీసుకురావడం వంటివన్నీ స్థానిక నాయకులకు ఆయనపై ఉన్న ఈర్ష్యాద్వేషాలకు నిదర్శనంగా చెప్పుకోవచ్చు. అంతేకాదు.. తనను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు డీసీసీ అధ్యక్షుడి నుంచి స్టేట్మెంట్ ఇప్పించారు. గ్రేటర్ హైదరాబాద్ జనరల్ సెక్రెటరీగా ఉన్న తనను డీసీసీ నుంచి ఎలా సస్పెండ్ చేస్తారని ప్రశ్నించి ఎదురు నిలిచిన ధైర్యం పుప్పాల భాస్కర్ సొంతం.

## తెలంగాణ ఉద్యమంలో 'బ్యాక్ఎండ్ సపోర్ట్'

తాను అధికారికంగా ఏ పార్టీ ఉద్యమకారుడిగా కనిపించకపోయినా, పోలీసులు వేధింపులకు గురిచేసినప్పుడు పార్టీలకతీతంగా, ఉద్యమం కోసం పనిచేసిన విద్యార్థులను విడిపించడం, పోలీస్ స్టేషన్లకు వెళ్లడం, తాను కూడా పోలీసుల నుంచి బెదిరింపులు ఎదుర్కోవడం వంటివి ఎదురయ్యాయని చెబుతారు. తాను అప్పట్లో బీఆర్ఎస్ పార్టీలో లేకున్నా తెలంగాణ ఉద్యమంలో విద్యార్థులు, యువకులు, ఉద్యమకారులకు 'బ్యాక్ఎండ్' సహాయం చేశానని, పోలీస్ స్టేషన్లలో అరెస్టయిన విద్యార్థులను విడుదల చేయించడానికి వెళ్లడం తరచూ జరిగేదని అంటారు. అలాగే, ఉద్యమనేతలతో తనకు ఉన్న పరిచయాలను ఉపయోగించుకొని సహకరించానని, అలాంటి సందర్భాల్లో పోలీసుల నుంచి కూడా తనకు బెదిరింపులు ఎదురయ్యాయని చెబుతారు. తాను ఏ పార్టీలో ఉన్నానన్నది కాదని, ఆ సమయంలో తనకు చేతనైన సహాయం చేశానని అంటున్న పుప్పాల భాస్కర్ మనస్తత్వాన్ని గమనిస్తే.. ఇది ఒక వ్యక్తి రాజకీయ గుర్తింపు కోసం కాకుండా, పరిస్థితులను బట్టి స్పందించే తీరుకు అద్దం పడుతుంది. అలాంటి పరిణామాలతో విద్యార్థులు, యువకుల్లో తనంటే గౌరవభావం ఏర్పడిందని, 'మీరు ఏ పార్టీలో ఉన్నా.. ఉద్యమ సమయంలో మాకు అండగా నిలబడ్డారని' చెబుతూంటే గర్వంగా ఉంటుందంటారు.

## పార్టీ మారినా స్థిరత్వం :

స్థానికంగా కాంగ్రెస్ పార్టీలో అవగాహన లోపం ఉందంటారు పుప్పాల భాస్కర్. ఇదే మా పార్టీ ఇదే మా రాజ్యం అన్నట్టు కొంతమంది నడిపిస్తుంటారని, దీనివల్ల పార్టీకి నష్టం కలుగుతుందని అంటారు. సామర్థ్యం ఉన్న వాళ్లను వెనక్కి నెట్టడం, వచ్చిన అవకాశాలకు కూడా అడ్డుపుల్లలు వేయడం వంటి పరిణామాలతో తాను బీఆర్ఎస్లోకి వెళ్లానని చెబుతారు. అక్కడ కూడా తనకు చిన్న పదవి అనే ఆఫ్ఫ ఒక క్లారిటీ ఇస్తారు. గ్రేటర్ హైదరాబాద్ లెవెల్ లో కీలక పదవి చేసిన వారు.. ఇక్కడ డివిజన్ అధ్యక్షుడిగా ఇస్తే హోదా గురించి ప్రశ్నించొద్దు అని బీఆర్ఎస్ నేతలు చెప్పినప్పుడు భాస్కర్ వాళ్లకు క్లారిటీ ఇచ్చారు. 'తనకు తాను నివసించే డివిజ్న పట్టు కావాలి, స్థానిక ప్రజలకు తాను సేవ చేయాలి, కార్పొరేటర్ అయితే చాలు.. కింద స్థాయి నుంచే ముందుకు వెళ్తా.' అని క్లియర్ కట్గా చెప్పేశారు పుప్పాల భాస్కర్. ఆ క్లారిటీ తోనే కేటీఆర్ సమక్షంలో, ఎంఎల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే వివేకానంద ప్రోద్భలంతో బీఆర్ఎస్లో జాయిన్ అయినట్టు వివరించారు. అప్పటి నుంచి బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడిగా సుమారు ఆరున్నర సంవ త్సరాల పాటు పనిచేశారు. అయితే, ఇక్కడ కూడా ఆయనకు కొన్ని ఒడిదుడుకులు ఎదురయ్యాయి. గతంలో టికెట్ వస్తుందన్న ఆశ పెట్టుకుంటే, పెద్ద్ మొత్తంలో ఖర్చు చేసి కూడా రెడీ అయితే, చివరి నిమిషంలో మార్పులతో అవకాశం రాకపోవడం అనేది చేజారిన అవకాశంగా ఆయన చెబు తారు. ఈ పరిణామాలను గమనించిన బీజేపీ, కాంగ్రెస్ నేతలు తమ పార్టీలోకి రావాలని, అవకాశాలు ఇప్పిస్తామని ఫోన్లు చేసినా పార్టీ మారలేదంటారు. తాను ఇప్పటికే ఒక పార్టీలో స్థానిక రాజకీయాలు నచ్చక మారానని, తరచూ అలా పార్టీలు మారదలచుకోలేదని ఆయన చెప్పే సమాధానం నిర్ణయంతో స్థిరత్వానికి నిదర్శనంగా చెప్పుకోవచ్చు.

# ప్రజాసేవ - బాధ్యత



ఇక, ప్రజాసేవ విషయానికి వస్తే.. పుప్పాల భాస్కర్ తన కళ్లముందు కనిపించే సమస్యలను చూస్తూ వదిలేయరు. ఎవరైనా అవసరం ఉందని తన దగ్గరికి వస్తే ఊరికే పంపించరు. పార్టీలకు అతీతంగా, ప్రాంతాలకు అతీతంగా అవసరార్థులకు సహాయం చేస్తారు. తనతో అయిన పనులు.. తానే చేయిస్తారు. లేదంటే స్థానిక ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ సహకారంతో అభివృద్ధికి అవసరమైన సాయం తీసుకుంటారు.

## షాపూర్ చౌరస్తా - ఫుట్ ఓవర్ బ్రిడ్జ్‌కు మొదటి అడుగు :

భాస్కర్ తాను చెప్పిన అభివృద్ధి పనుల్లో ప్రధానమైనది శాపూర్నగర్ చౌరస్తా ట్రాఫిక్ సమస్య. ఇండస్ట్రియల్ ఏరియా కావడంతో నిత్యం ఉదయం సమయంలో ఏడున్నర నుంచి పది గంటల వరకు వేలాది కార్మికులు రోడ్డు దాటుతూ పరిశ్రమలకు వెళ్తారు. ఆ క్రమంలో చిన్నా, పెద్దా రోడ్డు ప్రమాదాలు నిత్యకృత్యంగా ఉండేవి. రోజూ తన కళ్లముందే కార్మికులు, ముఖ్యంగా మహిళా కార్మికులు ప్రమాదకరంగా రోడ్డు దాటడం, ప్రమాదాల బారిన పడటం ఆయనను కలచివేసింది. దీంతో, ఆ ప్రాంతంలో 'ఫుట్ ఓవర్ బ్రిడ్జ్' ప్రతిపాదన చేశారు పుప్పాల భాస్కర్. అయితే, తానుచెప్పిన ప్రతిపాదన విని ముఖ్యనేతలు ఒక్కసారిగా నవ్వారని భాస్కర్ గుర్తు చేసుకుంటారు. ఇది సెంట్రల్ హైదరాబాద్











కాదని, ఇక్కడ అలాంటి వాటిగురించి ఊహించడమే పొరపాటనే విధంగా మాట్లాడారంటారు. అయినప్పటికీ వాళ్ల మాటలు పట్టించుకోకుండా, ఆ సమస్యను వదిలిపెట్టకుండా.. పోలీస్ కమిషనర్ స్థాయి వరకు లేఖలు ఇచ్చి మరీ.. సిగ్నల్స్ ఏర్పాటు చేయించానని గర్వంగా చెబుతారు. మూడు చౌరస్తాల్లో ఈరోజు సిగ్నల్స్ రావడం, కార్మికులు రోడ్డు దాటడం సులభం కావడం తన చొరవతోనే జరిగిందని ఒకింత గర్వంగా చెబుతారు. ఇక్కడ ఆయన వ్యక్తిత్వం గురించిన మరో అంశం చూస్తే.. 'నవ్విన వాళ్ల ముందే సగర్వంగా ఆ పనులు చేయించుకోవడం' పుప్పాల భాస్కర్కే సాధ్యమన్న విషయం మనకు అర్థమవుతుంది.

## 'శాపూర్‌నగర్' పేరును కాపాడిన పోరాటం :

షాపూర్ నగర్ డివిజన్ పేరు మార్చి సూరారం చేయాలన్న ప్రయత్నం జరిగినప్పుడు, ఆ పేరును మార్చకుండా అన్ని పార్టీల నేతల దగ్గరకు వెళ్లి విజ్ఞాపన పత్రాలు ఇచ్చి ఒక రకంగా స్థానికులతో కలిసి పోరాటమే చేసినట్లు చెప్తారు. షాపూర్ నగర్ మార్కెట్ అంటే సెకండ్ బేగంబజార్ అనే గుర్తింపుని కాపాడటం పుప్పాల భాస్కర్ లక్ష్యంగా కనిపిస్తుంది. కొన్ని సంవత్సరాల తర్వాత మళ్లీ షాపూర్ పేరు రావడంతో, అప్పట్లో తనతో పాటు నిలబడిన వాళ్లు 'ఆ రోజు కొట్లాడితే ఈ రోజు వచ్చింది' అని ఫోన్ చేసి చెప్పినట్లు వివరించారు. ఇది ఆయనకు 'పబ్లిక్ ఐడెంటిటీ'పై ఉన్న ఆసక్తికి నిదర్శనం.

## డ్రైనేజీ నుంచి సీసీ రోడ్ల దాకా :

షాపూర్‌నగర్ మార్కెట్లో బురద నీళ్లు, డ్రైనేజీ ఓవర్ఫ్లో ఇవ్వీ సర్వ సాధారణం అని స్థానికులు చెప్పుకుంటారు. కానీ, భాస్కర్ మాత్రం రోడ్డుమీద గౌరవంగా నడవాల్సిన మహిళలు చీరలు ఎత్తుకుని నడిచే దృశ్యాన్ని చెబుతూ.. దాన్ని పెద్ద అవమానంగా భావిస్తారు. అందుకే అవకాశం దొరికినప్పుడల్లా అధికారులు, నాయకుల చుట్టూ తిరిగి.. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ స్థాయిలో మాట్లాడి అండర్గ్రౌండ్ డ్రైనేజీ, సెంట్రల్ డ్రైనేజీ, ఆ తర్వాత రోడ్డు వెడల్పు, సీసీ రోడ్డు వంటివన్నీ చేయించినట్లు చెప్పారు. ఇక, స్థానికులకు ఇబ్బందులు కలిగేలా, ట్రాఫిక్ సమస్య ఎదురయ్యేలా.. షాపుల ముందు ఆక్రమణలు, ఫుట్పాత్పై కూరగాయ బండ్లు పెట్టడం వంటివి తగ్గించేందుకు తనదైన ప్రయత్నం చేశారు భాస్కర్, ప్రత్యేకంగా ఈ సమస్యలపై షాపుల యజమానులతో పలుమార్లు మీటింగ్లు పెట్టి 'మార్కింగ్' చేయించి, వారిలో డిసిప్లేన్ వచ్చేలా చూసినట్లు గుర్తు చేసుకుంటారు. స్ట్రీట్ లైట్స్ గురించి కూడా చెబుతూ.. తమ మార్కెట్ వెనకాల సాయంత్రం పూట భయంగా ఉండేదని, తాను ఎన్నోసార్లు అధికారుల చుట్టూ తిరిగి లైట్లు పెట్టించానని, ఇప్పుడు లైట్లు రావడంతో... అక్కడి మా మార్కెట్ వాళ్లు.. ఏదైనా సాధించాలంటే భాస్కర్ లాగా పట్టుదలగా ఉండాలి' అని చెబుతూంటే గర్వంగా ఉంటుందంటారు.

## దీర్ఘకాల ఫలితం ఇచ్చే సాయం :

ఎడ్యుకేషన్ తోనే సొసైటీ బాగుపడుతుంది అనేది భాస్కర్ ఫిలాసఫీ. అందుకే.. దాతలే కాకుండా, తన సొంత ఖర్చుతో స్కూల్ పిల్లలకు బుక్స్ ఇవ్వడం, ఫీజులు కట్టలేని విద్యార్థులకు సాయం చేయడం, కాంపిటీషన్స్కు ప్రిపేర్ అవుతున్న ఒక ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి.. డబ్బుల్లేక చదువు మానేయాలని డిసైడ్ అయిన విషయం తెలుసుకొని అతన్ని పిలిపించి మరీ సుమారు 35వేల రూపాయల విలువైన బుక్స్ కొనిపెట్టడం, ఫీజు రీయింబర్స్మెంట్, స్కీమ్స్ గురించి అందరికీ అవగాహన కల్పించడం, విదేశాల్లో చదువుకోవాలనుకునే విద్యార్థులకు ఓవర్సీస్ లోన్స్ కోసం సహకారం చేయడం వంటివాటిలో ఆయనకు చదువు మీద, విద్యార్థులమీద ఉండే ప్రేమను చూడవచ్చు. తాను బుక్స్ కొనిచ్చిన ఓయూ విద్యార్థి.. తాను గవర్నమెంట్ టీచర్ అవుతాను అని చెప్పినప్పుడు ఒకరు టీచర్ అయితే వేల మందికి ఉపయోగపడతారు అన్న ఆలోచనతో సహాయం చేశానని చెప్పారు. అవసరార్థులకు ఆర్థిక సాయం చేస్తున్నామంటే.. కేవలం దానం కాదు, సమాజానికి దీర్ఘకాల ఫలితం ఇచ్చే చోట సాయం చేయడం అని ఆయన ఆలోచనలను బట్టి తెలుస్తుంది.

# కరోనా కాలం - రూ.62 లక్షల సేవ

## డబుల్ బెడ్రూమ్ - అబద్ధం చెప్పను

ఈ రోజుల్లో ఎవరైనా సరే.. ఒకటి చేస్తే.. పది చేసినట్లు చెప్పుకుంటారు. అది ఎవరికైనా సాయం చేయడమంటే.. మరీ ఎక్కువగా చెప్పుకుంటారు. కానీ, భాస్కర్ మాత్రం నిజాయితీగా మాట్లాడతారు. తాను ఎవరికైనా, దేనిగురించి అయినా మార్గనిర్దేశం మాత్రమే చేస్తే... వాళ్లకు ఆ పని పూర్తయితే.. తానే చేయించానని అబద్ధం చెప్పను అంటారు. తాను మార్గం చూపించాను, వాళ్లకు పని అయ్యింది అని నిష్కర్షగా చెప్పడం చూస్తే.. ఈయన ఈ కాలంలో ఉన్న రాజకీయ నాయకుల్లో ఉత్తముడని అనుకోకుండా ఉండలేం. డబుల్ బెడ్రూమ్ ఇళ్ల విషయంలో ప్రాసెస్ ట్రాన్స్పరెంట్గా జరిగిందంటారు. కలెక్టర్ సమక్షంలో లక్కీ డిప్ ద్వారా డ్రా తీసి అందరిముందూ లబ్దిదారులను ఎంపిక చేశారని చెబుతారు. అయితే, అర్హులైన వాళ్లతో అప్లికేషన్లు పెట్టించడం, బీపీఎల్ కుటుంబాలకు వాటి గురించి చెప్పడం, అవగాహనకల్పించడమే కాకుండా.. పర్సనల్గా కలెక్టర్, ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి, ఆఫీసుల చుట్టూ తిరిగి తొందరగా వచ్చేలా ముందుండి చేశానని మాత్రం చెప్తారు. కానీ, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు తానే ఇచ్చానని మాత్రం చెప్పుకోవడం తన మనస్సాక్షి ఒప్పుకోదంటారు.

## వైద్యం - ప్రథమ కర్తవ్యం

నిరుపేదలకు వైద్యం విషయంలో ప్రత్యేక చొరవ చూపిస్తారు పుప్పాల భాస్కర్. ఎవరికైనా ఆపరేషన్లు అయినప్పుడు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి వాళ్లకు ఎల్ఓసీలు ఇప్పించడంలో సహకరిస్తారు. ఎందుకంటే.. ఎల్ఓసీలు త్వరగా వస్తాయని, ఆర్థికంగా సాయం అందాలంటే సమయం పడుతుందని, అప్పటిలోగా వైద్య చికిత్స ఆలస్యమైతే వాళ్లు మరింత ఇబ్బందులు పడతారని అంటారు. ప్రధానంగా బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు చాలా మందికి ఇలా ఎల్ఓసీలు ఇప్పించానన్నారు. ఈ క్రమంలోనే నిమ్స్లో ఒక అమ్మాయికి ఆపరేషన్ అయితే, దాదాపు 14 లక్షల దాకా ఖర్చయ్యాయి. ఆ అమ్మాయి విషయంలో ప్రత్యేక చొరవ చూపించిన భాస్కర్ రెండుసార్లు రెండు దఫాలుగా రూ.5.70 లక్షలు ఆర్థిక సాయం ప్రభుత్వం నుంచి అందేలా చూశారు.



ఇక, కరోనా సమయంలో పుప్పాల భాస్కర్ పరిస్థితి ఆయన జీవితంలోనే ఒక కీలక ఘట్టం. ఆయన చెప్పింది వింటూంటే ఒకరకంగా సినిమాటిక్ గా అనిపిస్తుంది. మార్చి 23వ తేదీన తాను యూకే వెళ్లడానికి ఫ్లైట్ టికెట్ బుక్ అయ్యింది. వీసా వచ్చింది. కానీ, ముందురోజే అంటే.. మార్చి 22వ తేదీన లాక్డౌన్ విధించారు. మొత్తం లాక్ అయిపోయాయి. తల్లిదండ్రులు యూకేలో చిక్కుకుపోయారు. తాము కూడా యూకే వెళ్లాల్సి ఉన్నా... లాక్డౌన్ కారణంగా తాను, తన భార్యతో ఇక్కడే ఉండిపోవాల్సి వచ్చింది. అయితే, అదే సమయంలో తన తల్లి చెప్పిన సేవ అనే మాట గుర్తొచ్చింది.



'గవర్నమెంట్ బియ్యం ఇస్తుంది. కానీ గర్భిణీ స్త్రీకి పోషకాహారం ఎవరు ఇస్తారు?' అని తన తల్లి చెప్పిన మాటతో ఈ ఐడియా వచ్చిందని భాస్కర్ చెబుతారు.



అంతే.. కరోనా సమయంలో కాలికి బట్ట కట్టకుండా సర్వీసు చేశారు. మొదటి విడత కరోనా వేవ్ లో తన సొంతంగా 62 లక్షల రూపాయలు ఖర్చు చేశారు. అంగన్వాడీ కేంద్రంలో టీచర్లు, డ్వాక్రా గ్రూపుల లీడర్లతో మాట్లాడి లిస్ట్ తీసుకుని బాలింతలకు ప్రత్యేకంగా గుడ్లు, నిత్యావసరాలు వంటి సరుకులతో పోషకాహార కిట్స్ ఇంటింటికీ తఅందజేశారు.

































# పొల్యూషన్‌పై తగ్గేదే లే...

## 10,000 సానిటైజర్ బాటిల్స్

## డీసీపీ జేబులో ఉన్న బాటిల్పై తన ఫోటో

కరోనా సమయంలో పుప్పాల భాస్కర్ ప్రత్యేకంగా తన సొంత ఖర్చుతో 10,000 శానిటైజర్ బాటిల్స్ తయారు చేయించారు. తన ఫోటోతో పాటు.. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ఫోటోలను ముద్రించి పోలీస్ స్టేషన్లు, మున్సిపల్ ఆఫీసులు, శానిటేషన్, వాటర్ విభాగాలకు అందించారు. అయితే, ఇదే సమయంలో ఎప్పుడూ మర్చిపోలేని ఒక సంఘటన జరిగిందంటారు. తాను కరోనా సేవ చేయడానికి బయటకు వెళ్లినప్పుడు డీసీపీ తన వాహనం ఆపి బయట ఎందుకు తిరుగుతున్నావ్. అని ప్రశ్నించాడు. అదే సమయంలో డీసీపీ తన జేబులోని శానిటైజర్ బాటిల్ బయటకు తీసి చేతులకు రాసుకుంటున్నాడు. అప్పుడు భాస్కర్ ఎక్కువగా ఏమీ మాట్లాడలేదు. 'సార్, మీ చేతిలో ఉన్న బాటిల్ మీద ఎవరున్నారు చూడండి' అని చెప్పాడు. ఆ బాటిల్ మీద ఫోటో చూసి.. 'నువ్వేనా?' అని డీసీపీ ఆశ్చర్యపోయాడట. ఇలాంటి సంఘటనలు ఎన్నో ఎదురయ్యాయంటారు. తనకు సమస్యలు ఎదురైనప్పుడు తాను చేసిన సేవలే శ్రీరామ రక్షలా నిలుస్తాయంటారు. అలాగే, పీపీఈ కిట్లు కూడా సొంతంగా కొనుగోలు చేసి ఆస్పత్రుల్లో, అందజేశారు. అయితే కరోనా రెండో వేవ్లో తన కుటుంబానికి అంతటికీ కరోనా సోకడాన్ని గుర్తు చేసుకుంటారు భాస్కర్. ఆ సమయంలో రెమిడెసివిర్ ఇంజక్షన్లు తీసుకోవాల్సిన అవసరం వచ్చిందని చెబుతారు.

### మార్కెట్ షిఫ్టింగ్ సమయంలో ఏకం చేసిన అనుభవం :

షాపుర్‌నగర్ మార్కెట్ను ఒకేసారి షిఫ్ట్ చేస్తామని అధికారులు వచ్చినప్పుడు, చిన్న బండ్ల నుంచి మొదలుకొని పెద్ద జ్యూవెలరీ షాప్స్ వరకూ అందరినీ ఏకం చేశారు పుప్పాల భాస్కర్. ఎమ్మెల్యే వద్దకు వాళ్లను తీసుకెళ్లి, మార్కింగ్ చేయించి, పబ్లిక్కు ఇబ్బంది లేకుండా సర్దుబాటు చేసినట్లు భాస్కర్ చెప్పారు. ఏ ఒక్క షాపుకూ నష్టం కలగకుండా చూశానంటారు. ఈ విషయం 'మార్కెట్లో ఉన్న ప్రతి ఒక్కరికీ తెలుసు' అని ఆయన అంటారు.

### లేబర్ కేసులు - కమిషనర్ స్థాయిలో పోరాటం

షాపుర్‌నగర్ ఇండస్ట్రియల్ ఏరియా 'మినీ ఇండియా' లాంటిదని భాస్కర్ అంటారు. అన్ని రాష్ట్రాల కార్మికులు అక్కడ ఉంటారు. యాక్సిడెంట్లు జరిగిన కేసుల్లో న్యాయం జరిగే వరకు వదలలేదని చెప్తారు. ఇండస్ట్రియల్ ఏరియాలో ప్రమాదాలు జరిగినప్పుడు లేబర్ కమిషనర్ స్థాయి వరకు వెళ్లి న్యాయం చేయించిన సందర్భాలు ఉన్నాయని, అలాగే AXIS ENGINEERS అనే కంపెనీ మూసేసి ఉద్యోగుల్ని రోడ్డుపై పడేసిన సమ యంలో జీతాలు, సెటిల్మెంట్లు, వంటి అం శాల్లో ఉద్యోగులకు రూపాయి కూడా నష్టపో కుండా చెల్లింపులు జరిగేలా తాను దగ్గరుండి చేశానని చెప్తారు. ఒక చోట ఆయన 'మొదట నా గురించి మాట్లాడాల్సిన అవసరం లేదు, ముందు వీళ్ల సమస్య సెట్ చేయండి' అని తనకంటే సమస్యకే ఎక్కువ విలువ వస్తారు పుప్పాల భాస్కర్.



కొన్ని రెడ్ కేటగిరీ ఇండస్ట్రీలు గుట్టు చప్పుడు కాకుండా.. ప్రజలకు నష్టం కలిగే విధంగా 1000 ఫీట్ల బోర్లు వేసి వ్యర్థాలు లోపలికి పంపింగ్ చేశాయని, ఆ బండారాన్ని తాను బయటకి తీసి పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులను తీసుకొచ్చి చర్యలు తీసుకునేలా చేశానని, ఆ కంపెనీని సీజ్ చేయించానని భాస్కర్ చెప్పారు. ఈ విషయం బయట పెట్టినందుకు తనకు బెదిరింపులు, ఫోన్ కాల్స్ కూడా వచ్చాయని చెప్పారు. బోర్ల దగ్గరికి రావొద్దంటూ ఇబ్బంది పెట్టారంటారు. ఇలాంటి పరిణామాల కారణంగా సుభాష్ నగర్లో ఇప్పటికీ బోర్ నీళ్లు నల్లగా వస్తాయని ఆయన ప్రస్తావించారు.









# కాంట్రాక్టర్ నుంచి కార్పొరేటర్ వరకు

## విద్యతోనే ప్రగతి :

తమ డివిజన్లో, తమ ప్రాంతంలో చాలా పనులు చేయాల్సి ఉందని అంటారు పుప్పాల భాస్కర్. ప్రధానంగా ఎడ్యుకేషన్ మీద ఫోకస్ పెడతారు. అంగన్వాడీ సెంటర్లు పూర్తి స్థాయిలో పని చేయాలని చెబుతారు. ఇప్పటికీ చాలా సెంటర్లు అద్దె భవనాల్లోనే ఉన్నాయని, వాటికి సొంత భవనాలు అవసరమంటారు. బస్తీలు పెరిగినా.. బడుల కోసం స్థలం దొరకని పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక, ప్రభుత్వ స్కూల్లో అదనపు క్లాస్రూమ్స్, నీళ్ల సదుపాయం, బోర్లు, కనెక్షన్లు వంటివన్నీ మెరుగుపడాల్సిన అవసరాన్ని నొక్కి చెప్తారు. ఇక్కడ ఆయన చెప్పే మరో విషయం ఆసక్తికరంగా తోస్తుంది. తాను ఒక కాంట్రాక్టర్గా 32 స్కూల్లో అదనపు రూమ్స్, కన్స్ట్రక్షన్ వరక్స్ చేశానని చెప్పారు.



శంషాబాద్, పఠాన్చెరు, మియాపూర్ వరకు కూడా పనులు చేయిం చినట్లు చెప్పారు. అంటే ఆయన తాను కాంట్రాక్టర్గా చేసిన అనుభవంతో.. తమ ప్రాంతంలోని విద్యా



సదుపాయాల గురించి తాపత్రయపడుతుంటారు. సీనియర్ సిటిజన్స్ కోసం కమ్యూనిటీ హాల్ వంటి వసతులు కావాలని, మహిళలకు వాకింగ్ట్రాక్ అవసరమని, బస్తీ దవాఖానాల స్టాఫ్ సమస్య లు వంటి అంశాలనూ ఆయన ప్రస్తావించారు. మొత్తానికి 'ప్రభుత్వ పథకాలు అన్నీ ప్రజలకు చేరాలి' అనేది తన ఆశయంగా చెబుతారు. పదే పదే ఆ అంశాన్ని ప్రస్తావిస్తారు. షాపూర్నగర్ ఇప్పుడు స్టాగ్నేటెడ్ ఏరియా అని, ఇక్కడ అభివృద్ధితో పాటు.. సొసైటీ లైఫ్ క్వాలిటీ పెరగాలని భావిస్తున్నట్టు చెప్తారు. తాను 100% ప్రజాసేవలో, ప్రజలకు అందుబాటులో ఉంటానని, తన లైఫ్ 24/7 విత్ పబ్లిక్. అని స్పష్టంగా చెబుతారు.

## ఆధ్యాత్మికత - ప్రచారం కోసం కాదు :

గుడులు, దేవుళ్లు, అమ్మవారి సేవ, డొనేషన్ల గురించి ప్రస్తావిస్తే భాస్కర్ ఒకే మాట సింపుల్గా చెబుతారు. 'ఇవి వ్యక్తిగతం, రాజకీయం కాదు.. అడ్వర్టైజ్ చేసుకునేది కాదు' అని అంటారు. అమ్మవారి ఆశీర్వాదం వల్లే తమ కుటుంబం ఈరోజు నిలబడిందని, కోవిడ్ రెండోదశలో కరోనా సోకిన తర్వాత ప్రాణాలతో ఉన్నామంటే అమ్మవారి కరుణే కారణమంటారు. అదే అదృష్టమని చెప్తాడు. అమ్మవారి ఆశీర్వాదం కుటుంబంపై ఉందని, అందుకే తమకు తోచిన సహాయం చేస్తామని చెప్పారు. తమ తండ్రి ఈ విషయంలో ముందు చెయ్యిగా ఉంటారని కూడా గుర్తు చేసుకుంటారు.










ఆల్రెడీ ప్రజా సేవలో, పార్టీలో పదవిలో ఉన్న పుప్పాల భాస్కర్కు కార్పొరేటర్గా పోటీ చేయాల్సిన అవసరం ఏంటని ప్రశ్నిస్తే.. తనదైన శైలిలో సూటిగా సమాధానం చెబుతారు. తాను ఇప్పటివరకు పబ్లిక్ పనులు చేశానని, అయితే, అధికారం లేకపోవడంతో చాలా చోట్ల పనులు ఆగిపోయాయన్నారు. ఏఅవసరం ఉన్నా.. ప్రజా ప్రతినిధి వద్దకో, అధికారి వద్దకో వెళ్లాల్సిన అవసరం ఉంటుందని, అదే, తనకు ఒక అధికారిక పదవి ఉంటే, అదే కార్పొరేటర్ అయితే, మరింత ఫాస్టా పనులు చేయించగలుగుతానంటారు. అప్పుడు తాను చిన్న పనులకు కూడా వేరే వాళ్ల చుట్టూ తిరగాల్సిన అవసరం ఉండదని, తానే ఆదేశాలు ఇవ్వొచ్చని అంటారు. ఇప్పుడు తాను చూస్తున్న సమస్యలకు పరిష్కారాలు చూస్తున్న క్రమంలో కొన్ని పనులు 'సైన్ పవర్ ' లేక ఆగిపోయాయని చెబుతారు. అందుకే కార్పొరేటర్ పదవి అవసరమని, ప్రజల మధ్యే ఉంటూ మరింత ఎక్కువ పని చేయొచ్చంటారు. తనకు కాంట్రాక్టర్గా ఉన్న అనుభవం, ప్రభుత్వానికి సంబంధించిన పనులు చేసిన అనుభవంతో కార్పొరేటర్ అయ్యాక ఏం చేయాలో ఒక విజన్ ఉందని, మిగతా వాళ్లకూ, తనకూ మధ్య ఉన్న తేడా ఇదేనని స్పష్టంగా క్లారిటీ ఇస్తున్నారు పుప్పాల భాస్కర్. అంతేకాదు.. తన తపన పదవి కోసం కాదని, పదవి వచ్చినా, రాకున్నా ఎప్పటిలాగే ప్రజల మధ్యే ఉంటానంటారు. తనకు అవకాశం వస్తే.. షాపూర్నగర్ అనేది.. భవిష్యత్తులో పిల్లలు గర్వంగా చెప్పుకునే ప్రాంతంగా తయారు చేస్తానంటారు.





అనిల్ కుమార్ కుంట....
సందేశ్ మీడియా...
93933 44405